## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సీఎం సహాయనిధి పేదలకు వరమని మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్ యాదవ్ తెలిపారు. రాములమ్మ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. ఆర్థిక సమస్యను జగదీశ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా..ఎమ్మెల్యే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 27,500 మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కును శుక్రవారం తన కార్యాలయంలో జగదీశ్ యాదవ్ సదరు మహిళకు అందజేశారు.

**- మన్సూరాబాద్**

## గిరిజన దినోత్సవం



ఎన్టీఆర్‌నగర్ బంజారా కాలనీలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోపినాయక్, జగన్ నాయక్ హాజరయ్యారు.

**- ఆర్కేపురం**

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఎల్బీనగర్‌జోనల్ కార్యాలయం నుంచి స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు, విద్యార్థులు, పాల్గొన్న ఉప కమిషనర్ సుజాత



సైదాబాద్ : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతీనగర్ కాలనీలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ జంగం శ్వేత



బడంగ్‌పేట : అల్మాస్‌గూడ ఇంద్రహిల్స్ కాలనీలో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్ బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి



కాంగ్రెస్ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి పలు విభాగాల అధికారుల ఆధ్వర్యంలో బ్యాంకు కాలనీ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ ఉప కమిషనర్ జకీయా సుల్తానా, డీఈ వెంటేశం, స్థానిక నాయకులు కార్తీక్, సత్యనారాయణ, రంజిత్, అశ్విని, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**- చంపాపేట**



వనస్థలిపురం : బీమానగర్ కాలనీలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ సుజాతానాయక్, డీసీ జకియా సుల్తానా



మలక్‌పేట : ఫ్రెండ్స్ కాలనీలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి మొక్కను నాటుతున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



మన్సూరాబాద్ :విజయనగర్‌కాలనీలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, డీసీ తిప్పర్తి యాదయ్య




బడంగ్‌పేట : నాదర్‌గుల్ మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో మొక్క నాటుతున్న కమిషనర్ రఘుకుమార్

## చరక జయంతి వేడుకలు



గడ్డిఅన్నారంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (సీసీఆర్ఎఎస్)లో శుక్రవారం చరక మహర్షి జయంతి వేడుకలను జరుపుకున్నారు. సంస్థ డైరెక్టర్ జి.పి. ప్రసాద్ మాట్లాడుతూ.. చరక మహర్షి వ్యాధులకు చికిత్స విధానం తెలిపారని, మూలలను విశిష్టతను గ్రంథాల్లో వివరించారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌మానే, డాక్టర్ సాకేత్‌రాం, డాక్టర్ బిస్వారంజన్, డాక్టర్ క్రిస్‌ఆంటోనీ, లైబ్రేరియన్ కె. శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. **- సైదాబాద్**







## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సుబ్బ రాంరెడ్డి తెలిపారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ నెరోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోస్టర్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి డీఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నార్కోటెక్ సీఐ ప్రవీణ్, శ్రీనివాస్, మీర్‌పేట సీఐ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి సునీత, ప్రిన్సిపాల్ రవిశంకర్, మురళీ మోహన్ పాల్గొన్నారు. **- బడంగ్‌పేట**

## డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌ను బర్తరఫ్ చేయాలి

మన్సూరాబాద్ : దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌ను బర్తరఫ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ డిమాండ్ చేశారు. పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఎల్బీనగర్‌లోని సీరిస్ రోడ్డు నుంచి అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్యగా బీఎస్పీ భావిస్తుందన్నారు. చర్యలు తీసుకోకపోతే డీజీపీ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**అగ్రవర్ణాలపై దాడి జరిగితే ఈ విధంగానే స్పందిస్తారా?**

అగ్రవర్ణాలపై దాడి జరిగితే పాలకులు, ప్రభుత్వ అధికారులు ఈ విధంగానే స్పందిస్తారా అంటూ బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఇబ్రహం శేఖర్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శులు ధర్మేందర్, రామచంద్రం, కార్యదర్శులు జగన్, దయాకరన్ మౌర్య, నాయకులు రాములు, నాగరాజు పాల్గొన్నారు.

## దివ్యాంగ జంటకు వివాహం



దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిర్డిసాయిబాబా సంస్థాన్ ట్రస్టు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ జంటకు వివాహం జరిపించారు. గౌలిపుర శాంతి దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు శ్రీగిరి రజిని అభ్యర్థన మేరకు రాముడు, మంజులకు వివాహం జరిపించారు. సాయిబాబా సంస్థాన్ ట్రస్టు మాజీ చైర్మన్ గుండ మల్లయ్య పట్టువస్త్రాలు, మంగళ సూత్రాలు అందజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థాన్ ట్రస్టు చైర్మన్ బీవీ శ్యాంకుమార్, కోశాధికారి పూర నర్సింహా గుప్త, జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్, కార్యవర్గసభ్యుడు శ్యామలరావు పాల్గొని జంటను ఆశీర్వదించారు.

**- ఎల్బీనగర్**



కర్మన్‌ఘాట్ పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యఅతిథిగా సినీ హీరో ఆకాశ్ జగన్నాథ్ హాజరై బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్‌తో కలిసి పూజలు చేశారు. బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు రాజ్ కుమార్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేశ్ గౌడ్, విఠల్ గౌడ్, జగదీశ్‌గౌడ్, శివగౌడ్, చందు యాదవ్, నాయకులు సదానంద రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**- చంపాపేట**

# శ్రావణమాస మొదటి శుక్రవారం ..
# నాగుల పంచమి వేడుకలు

మన్సూరాబాద్ : శ్రావణ తొలి శుక్రవారం, నాగుల పంచమి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ ఆలయం ప్రాంగణంలోని నాగలింగేశ్వర స్వామి, మానసాదేవి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. విఠల్‌రెడ్డి ప్రతి శుక్రవారం అమ్మవారిని అలంకరించి పూజలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్లు పోచబోయిన గణేశ్ యాదవ్, నాంపల్లి శంకరయ్య, సభ్యుడు నాంపల్లి కృష్ణ, అర్చకుడు శ్రీధరాచార్యులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్ : సీఆర్ ఎన్‌క్లేవ్ పోచమ్మ ఆలయం ప్రాంగణంలో మానసాదేవి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి



మలక్‌పేట : శ్రీపురం కాలనీలోని నల్లపోచమ్మ ఆలయం ఆవరణలోని పుట్టవద్ద నాగదేవతకు పూజలు చేస్తున్న మహిళలు



ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి పూజలు చేశారు. **- ఆర్కేపురం**



సైదాబాద్ : నాగలమ్మ ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి

**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT AND SESSION JUDGE-CUM-II-ADDL. MSJ-CUM-II-ADDL. FAMILY COURT AT: MEDCHAL**

O. S. No. 557 OF 2022
(Old O.S.No. 219 of 2021)

BETWEEN:-
Sri Hari Constructions, Rep. by Shiv Kumar Agarwal ...Plaintiff
AND
Gudipudi Bhavani & others ...Defendants
To,
1. Gudipudi Bhavani W/o Gudipudi Raghuram D/o Kona Vasantha Rao, R/o H.No.1-1-618/106, Aditya Residency, CTO Colony, Mohan Nagar, Kothapet, Saroor Nagar, R.R. District, T.S. **(D1)**
2. Katta Laxmi Kumari W/o K. Sridhar, R/o H.No.28-174/2/1/D, Vijaya Nagar Colony, Amedkar Statue, Gandhi Nagar, R.R. Dist., T.S. **(D3)**

Please take notice that the above named plaintiff has filed O.S.No.557 of 2022 for Specific Performance against you and others and the said suit is posted on 06.09.2024 for your appearance, hence you are hereby directed to appear before the above said Hon'ble Court on 06.09.2024 at 10.30 AM in person or through your pleader and if you failed to appear before the above said Hon'ble Court, then the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
**M/s. SUKHRAJ,** Advocates
H.No.12-1- 274, Asif Nagar, Kummarwadi,
Hyd-500028, Telangana.Cell : 9177019888

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR**

O.S.No. 748 of 2023

Between :
1. Kota Rama Devi W/o. Late K.Bhaskar Reddy, Aged about 47 years, Occ: Housewife,
2. Sai Sri Valli, D/o.K.Bhasker Reddy, Aged about 24 years, Occ: Housewife,
3. Jeevan Raghava Reddy S/o.K.Bhasker Reddy, Aged about 22 years, Occ: Student, All are R/o.H.No.12-16 & 17, Saradha Talkies Lane, Sri Kodanda Ram Nagar, Saroornagar, Ranga Reddy District-500036 ..Plaintiffs
And
1. The Tahsildar, Saroornagar Mandal, R.R.District.
2. All concerned ..Defendants
To
All concerned

Take notice that the plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as legal heirs of the deceased Kota Bhasker Reddy, S/o.Kota Raghuma Reddy who died on 26-06-2023. The above suit is posted to 10-09-2024. If any person having any objection in respect of the claim made by the plaintiffs, they may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
**G.USHA RANI,** Advocate,
O/o.Flat No.G-8, CSR Estates, Plot No.42,
HUDA Complex, Saroornagar, R.R.District – 35
Counsel for the Plaintiffs

## మసాల దోశలో..ఫెవీ క్విక్

సైదాబాద్ : మసాల దోశ తిందామని వెళ్లిన ప్రభుత్వ ఉద్యోగులకు చేదు అనుభవం ఎదురైంది. సైదాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేసే ప్రవీణ్, అఖిల్ శుక్రవారం సాయంత్రం గడ్డిఅన్నారంలోని చింతచెట్టు సమీపంలోని రాఘవేంద్ర హోటల్‌కు వెళ్లారు. ఒకరు సాదా దోశ, మరొకరు మసాల దోశకు అర్డర్ ఇచ్చారు. ప్రవీణ్ ప్లేట్‌లోని మసాల దోశలో ఫెవిక్విక్ దర్శనం ఇవ్వటంతో కంగు తిన్నాడు. వారు మసాల దోశలో ఫెవిక్విక్ ఏమిటని హోటల్ సిబ్బందిని ప్రశ్నించారు. యజమానికి ఫిర్యాదు చేయగా ఏదో పొరపాటు వచ్చిందంటూ సమాధానం ఇచ్చాడు. నిలదీయటంతో... బిల్లు చెల్లించవద్దంటూ ఉచిత సమాధానమిచ్చాడు. దీంతో జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులకు సమాచారం అందించి ఫొటో, వీడియాను పంపి ఫిర్యాదు చేశారు. రాఘవేంద్ర హోటల్‌పై ఇప్పటికే కేసు నమోదు చేశామని, మళ్లీ కేసు నమోదుచేసి, శనివారం కలెక్టర్‌కు నివేదిక పంపుతామని అధికారులు చెప్పారని బాధితులు మీడియాకు వివరించారు.

**నెల రోజుల్లోనే రెండు సార్లు.. తీరు మారని హోటల్ యాజమాన్యం**

రాఘవేంద్ర టిఫెన్ సెంటర్‌లో నెల రోజుల్లో రెండు ఘటనలు చోటు చేసుకున్నాయి. గత నెల మొదటి వారంలో పూరి కుర్మాలో పురుగు రావటంతో కస్టమర్ ఎక్స్‌లో పోస్ట్‌చేయటంతో వైరల్ అయిన విషయం ఇంకా మరిచిపోలేదు. మళ్లీ అదే హోటల్‌లో మసాల దోశలో ఫెవ్వికిక్ రావటంతో స్థానికంగా సంచలనంగా మారింది. హోటళ్ల నిర్లక్ష్య ధోరణిపై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

